కార్మికుల వేతనం..

పాతబకాయిలకు..!

◆అధికారుల నిర్లక్ష్యంతో నష్టం

◆కార్మికుల ఖాతాల్లో జమకాని కోవిడ్ వేతనాలు



రూ.8.40 లక్షలకు సంబంధించి రిసెప్ట్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు నష్టాన్ని చేకూర్చింది. కోవిడ్ సమయంలో పని చేసిన కార్మికులకు చెల్లించే వేతనాలు ఇవ్వడంలో అధికారుల నిర్వాకం ఫలితంగా వారికి అందకుండా పోయాయి. దీంతో కోవిడ్ కార్మికుల వేతన కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కోవిడ్ సమయంలో 70 మంది విధులు నిర్వహించారు. వీరికి సంబంధించి రూ.8.40 లక్షలు వేతనాలు రావాల్సి ఉంది. వీటిని చెల్లించాల్సిన సిఐటియు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 70 మంది కార్మికులకు రావాల్సిన వేతనాలకు సంబంధించి ఈ నెల 20వ తేదీన కార్పొరేషన్ అధికారులు రూ.8.40 లక్షల చెక్కును తయారు చేశారు. దీనిని టీఎల్ఎఫ్ ఖాతాలో జమ చేశారు. అయితే టీఎల్ఎఫ్ ఆప్కాస్‌కు రూ.21లక్షలు ఈపీఎఫ్, ఈఎస్ఐలకు బకాయి ఉండటంతో ఈ డబ్బుకాస్త వాటికి జమ అయ్యింది. దీంతో ఎన్నో నెలల నుంచి వేతనాలు వస్తాయని ఆశలు పెట్టుకున్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగింది. అధికారులు వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికులకు పెండింగ్ ఉన్న వేతనాలు అందించేశామని గొప్పలు చెబుతున్నారు. చెక్కు రాశాం.. మా పని అయిపోయింది అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తమకు వేతనాలు అందలేదని కార్మికులు అడిగితే దీనికి సంబంధించి సరైన సమాచారం ఇచ్చే అధికారే కరువయ్యారు. సమాన పనికి సమానవేతనం, రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం నుంచి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లో వేతన బకాయిలను కూడా సక్రంగా అందిచకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై కార్మికులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే మెప్మాలో అవినీతి రాజ్యమేలుతుండటంతో వాటిని విచారించి చర్యలు చేపట్టాల్సిన ఉన్నతాధికారి సైతం చేష్టలుడికి చూస్తూ ఉండిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కార్మికులకు న్యాయం చేయండి

నాగభూషణం, మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.

కోవిడ్ సమయంలో కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి నెలల తరబడి విధులు నిర్వహించారు. వీరికి ఇంత వరకు వేతనాలు ఇవ్వలేదు. పోరాటాలు, విజ్ఞాపనల ఫలితంగా అనంతపురం కార్పొరేషన్ అధికారులు వేతనాలకు సంబంధించి చెక్కులు తయారు చేసి ఖజానాకు పంపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నగదు కాస్తా ఆప్కాస్ బకాయిల్లోకి వెళ్లిపోయింది. దీంతో కార్మికులకు నష్టం జరిగింది. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల వేతనం వారి ఖాతాల్లో జమ జరిగేలా చర్యలు తీసుకోవాలి.

అనంతపురంలో మున్సిపల్ కార్మికుల సమ్మెలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

మున్సిపల్ కార్మికుల నిరసనాగ్రహం

సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విధులను బహిష్కరించి నిరసనలు తెలిపారు. అనంతపురంలో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయం వద్ద బైటాయించి నిరసన తెలిపారు. అనంతపురంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం ప్రాంతాల్లో నిరసన తెలిపారు. వీరికి పలు కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

వార్త 6లో

అనంతపురంలో ప్లేట్లు మోగిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు

అంగన్‌వాడీల నిరసన 'మోత'

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె కొనసాగుతోంది. మంగళవారం నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన 'మోత'మోగించారు. దీక్షా శిబిరాల వద్ద ప్లేట్లను మోగిస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడాలంటూ నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. పుట్లూరులో వేప ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఆత్మకూరులో వేప ఆకులు మెడలో వేసుకుని చెవిలో పూలుపెట్టుకున్నారు. అనంతపురంలో కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో భిక్షాటన చేశారు. మిగిలిన మండలాల్లోనూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి.

వార్త 6లో

ముఖ్యమంత్రీ.. మాగోడు పట్టదా..?

◆7వ రోజు కొనసాగిన ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె ◆భిక్షాటనతో నిరసన

అనంతపురంలో భిక్షాటన చేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నాం. ఎన్నికల్లో మాకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నాం... అనేక మార్లు విజ్ఞాపనలు చేసినా ముఖ్యమంత్రికి మా గోడు పట్టదా'..? అంటూ సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్-ఎస్ఎ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ సమ్మె శిబిరం వద్ద ఉద్యోగులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. తోపుడు బండ్లు, దుకాణాలు, పెట్రోల్ బంక్‌లు, ప్రజలతో వారి గోడును వెల్లబోసుకున్నారు. కలెక్టరేట్ నుంచి సంగమేష్ సర్కిల్ వరకు భిక్షాటన కొనసాగింది. ఎస్ఎస్ఎ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, సీనియర్ నాయకులు జిలాన్, ఎపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రఘురామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, నాయకులు తిప్పేస్వామి, అక్కులన్న, ఓబిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఎస్-ఎస్ఎలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలి. లేకుంటే ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేస్తున్న ఆందోళన మరింత ఉధృతం అవుతుంది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాము, సంధ్యారాణి, రాజారెడ్డి, నవీన్, చందన, శ్రీదేవి, మన్సూర్, నరేంద్ర, కళావతి, అరుణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

యుటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న గేయానంద్ తదితరులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోరాటాల ద్వారానే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జెవివి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్-2024 (యుటిఎఫ్) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రభుత్వంతో పోరాడి సాధించుకోవాల్సిన విద్యారంగ సమస్యలు ఆర్థికపరమైన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు, ఒపిఎస్ అమలుతోపాటు అన్నిరకాల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ 45ఏళ్లుగా ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే డైరీని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ ఎనలేని పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నాయకులు లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య, కోశాధికారి రాఘవేంద్ర, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్, జిలాన్, నాగేంద్ర, నాయకులు రాజేంద్ర, వెంకట్‌నాయుడు, వీరేశ్వరాచారి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్సియల్‌లో అధికారుల తనిఖీ

అనంతపురం : గార్లదిన్నె మండలానికి బదిలీ అయిన అనంతపురము అర్బన్‌కు చెందిన ఎపి మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రదర్శన పట్టికలు, విద్యార్థుల హాజరు పట్టిక, పరిసరాల శుభ్రతను, బియ్యం, తదితరాలను పరిశీలించారు. తనిఖీలో గుర్తించిన లోపలపై ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.శేషగిరి, జె.వాసుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

'వ్యూహం' సినిమాను రద్దు చేయాలి

శింగనమల : ప్రతిపక్ష పార్టీల నాయకులను కించపరిచే విధంగా తీసిన వ్యూహం సినిమాను వెంటనే రద్దు చేయాలని అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రామ్‌గోపాల్‌వర్మ టిడిపి నాయకులను టార్గెట్ చేసి సినిమాలు తీయడం బాధాకరమన్నారు. వ్యూహం సినిమాలో టిడిపి అధినేత చంద్రబాబుతోపాటు జనసేన నాయకులు పవన్‌కళ్యాణ్‌ను కూడా కించపరిచే విధంగా చిత్రీకరణ చేశారన్నారు. వెంటనే సినిమాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సినిమా షూటింగ్ కోసం పరిశీలన

ఉరవకొండ : సినిమా చిత్రీకరణ కోసం కన్నడ హీరో సుధీర్ మంగళవారం మండలంలోని పెన్నోబిలం, తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ తాను నిండు పౌర్ణమి, విడాతోపాటు ఇడ్లీ వడ సాంబార్ వంటి కామెడీ సినిమాలను తీసినట్లు తెలిపారు. మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉందన్నారు. మరో సినిమా ప్రస్తుతం షూటింగ్ కోసం ఈ ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించి ఎంపిపి వెలుగొండ నరసింహులు, ఎంపిడిఒ అమృతరాజును కలిశారు. ఉరవకొండ ఎంపిడిఒ అమృతరాజు తనకు మంచి మిత్రుడు అన్నారు.

వంగవీటి మోహన్ రంగాకు నివాళి

గుత్తి : మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని పురస్కరించుకుని మండల బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు అరికిచెర్ల పులికొండ, అధ్యక్షుడు బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గుత్తిలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బలిజ సంఘం ఉపాధ్యక్షుడు వలసాని శ్రీనివాసులు, నాయకులు పగడాల శ్రీనివాసులు, గోరంట్ల నాగయ్య, పాటిల్ సురేష్, సునీల్, ఆదినేని రామాంజనేయులు, ప్రసాద్, అరుణ్, ఈశ్వర్, రమేష్, శ్రీకరం హరి, ఎస్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ ఇబి.దేవి

అనంతపురం : హక్కులపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి.దేవి సూచించారు. మంగళవారం స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయంలో నిర్వహిం చిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు బాధ్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా వస్తువులు, సేవల్లో లోపాలు ఉన్నట్లయితే వినియోగదారుల కమిషన్‌కు వెళ్లి పరిహారం పొందవచ్చన్నారు. ఇకపోతే వైద్యులు రోగుల పట్ల ఆప్యాయతగా ఉండాలన్నారు. అనవసరమైన పరీక్షలు చేయకుండా అవసరాలు మేరకే వైద్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి అసదుల్లా, డిఐఒ యుగంధర్, వైద్యులు సుజాత, నారాయణస్వామి, రవిశంకర్, గంగాధర్‌రెడ్డి, ఏఓ గిరిజామనోహర్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌మూర్తి, విజయభాస్కర్‌రెడ్డి, మాస్ మీడియా అధికారి ఉమాపతి, డిప్యూటీ డెమో త్యాగరాజ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'కాలవా'.. విమర్శలు మానుకో..: విప్ కాపు

మాట్లాడుతున్న విప్ కాపు

అనంతపురం : మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఇప్పటికైనా తనపై విమర్శలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని విప్ కాపు రామచంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏమీ చేయకపోగా ఇసుకలో మూడు వందల కోట్లు కొట్టేశారని ఆరోపించారు. ఇప్పుడు వచ్చి తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను గెలిచాక రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించానన్నారు. నలబై గ్రామాలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. రేపటి నుంచి తాను చేసి అభివృద్ధిపై సెల్ఫీ ఛాలెంజ్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 52 చెరువులకు నీరిచ్చేలా డీపీఆర్ రిపోర్ట్ సిద్ధం చేయించామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కాపు మాధవరెడ్డి పాల్గొన్నారు.

కురుబ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసులు

బెలుగుప్ప : కురుబ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాటిల్ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కురుబ సంఘం ఆధ్వర్యంలో అనంతపురంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.

డిఇఒకు ఎమ్మెల్సీ పరామర్శ

అనంతపురం : అనంతపురంలోని డిఇఒ ఎం.సాయిరాంను నివాసంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకుని ఉద్యోగంలో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల చంద్ర, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

అనంతపురం కార్పొరేషన్ : సిఎం జగన్మోహన్‌రెడ్డిని అనంతపురం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సోమవారం పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతోపాటు సీనియర్ వైసీపీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి ఉన్నారు.

అంగన్వాడీలపై నిర్లక్ష్యం తగదు

శింగనమల : అంగన్వాడీలు 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కనీసం స్పందించకపోవడం తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. మహిళలు, పిల్లలు, గర్భిణులకు విశేష సేవలు అందించే అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వీడాలన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతికి అంగన్వాడీలు వినతిపత్రం సమర్పించేందుకు యత్నిస్తే పట్టించుకోకుండా పోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలు ఎమ్మెల్యే వాహనం వద్దకు రాగానే పోలీసులతో అడ్డగించడం చూస్తేంటే నిరంకుశ పాలనకు అద్దపడుతోందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేతోపాటు ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాసుత్రి వద్ద అన్నదానం

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి ట్రస్టు సభ్యులు చిత్తా శ్రీలత శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా వారి కుమార్తె చిత్తా శ్రీలక్ష్మి, అల్లుడు ప్రదీప్ బట్ట అన్నదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్రమణ్యం, చిత్తా శ్రీధర్, సుబ్బారావు, ఓబుళపతి, కిష్టప్ప, శశికళ, శివ ప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్ర'

ఉరవకొండ : రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో యువజన నాయకులతో కలిసి ఇందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో 76 గ్రామ సచివాలయ పరిధిలో క్రీడలు ప్రారంభమైనట్లు వివరించారు. యువత ఆరోగ్యంగా ఉండడంతో పాటు క్రీడల్లో కూడా వారిని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ ఆమిద్యాల రాజేష్, ఉరవకొండ పట్టణ యూత్ అధ్యక్షులు సింగాడి ధనరాజ్, రూరల్ యూత్ అధ్యక్షులు, ఉదయ్ తేజ, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలంకు ప్రత్యేక బస్సు

రాయదుర్గం : రాయదుర్గం ఆర్టీసీ డిపో నుంచి మంగళవారం అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సురేష్‌కుమార్ తెలిపారు. పౌర్ణమి సందర్భంగా రాయదుర్గం నుంచి అరుణాచలానికి ప్రత్యేక సర్వీసు 36 మంది ప్రయాణికులతో బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

పుట్లూరు : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ దిలీప్‌కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ, ఎస్ఐ

టిడిపితోనే పేదల సంక్షేమం

పామిడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పామిడి

తెలుగుదేశం పార్టీతోనే పేదల సంక్షేమంతోపాటు రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ డాక్టర్స్ సెల్ అంతపురం పార్లమెంట్ అధ్యక్షురాలు హిమబిందు తెలిపారు. మంగళవారం మండలంలోని ఎదురూరు గ్రామంలో 'బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజరాంపల్లి మారుతీప్రసాద్‌రెడ్డి, ఎదురూరు మాజీ సర్పంచి విజయభాస్కర్, ఆర్.రామాంజనేయులు, నెట్టికల్లు, టి.సూరి, సుంకన్న, రామాంజనేయులు, ముసలిరెడ్డి, దేవరపల్లి మాజీ సర్పంచి ప్రతాప్, తిరుపాలు, రామాంజి, శీన, నల్లప్ప, మునీంద్ర, ప్రతాప్, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, అరుణ, జానకి, రాధా, మనోహర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సిఎం జగన్ అరాచక పాలనతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయచౌదరి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని పొబ్బర్లపల్లి గ్రామంలో 'బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరుపాక్షిరెడ్డి, కన్నెపల్లి రాజశేఖర్‌గౌడ, సందీప్, తిమ్మప్పచౌదరి, సుభాన్, బసవేశ్వర గౌడ, ముప్పలకుంట చిత్తప్ప, అబ్దుల్ రహిమాన్, గౌని శ్రీనివాసులురెడ్డి, మల్లిపల్లి నారాయణ, రాజేష్, పాలబండ్ల రామన్న, భీమలింగ, వైబి.ఆంజనేయులు, మంజునాథ్, కుమార్ బాబు, కొంకలి తిప్పేస్వామి, మంజునాథ్, రవి, గురుషాంత్, ఆలేష్, తిప్పేస్వామి, కెఎస్ మల్లికార్జున గౌడ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

పామిడి : లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణురాలు డాక్టర్ నందిని దాదాపు 220 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 77 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. వీరందరినీ బెంగళూరు శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి అనంతపురం ఇస్కాన్ అధినేత దామోదర్ ప్రభు, గోశాల పర్యవేక్షకుడు సుదర్శన్ ప్రభు, అకౌంటెంట్ పృథ్వీ సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నల్లపాటి తిరుపతినాయుడు, వైద్యులు శాంతిప్రియ, మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్‌కుమార్, డైరెక్టర్లు పీసీ సుహాన్, గంగశేఖర్, సురేష్, షేక్షావలి, శంకర కంటి ఆసుపత్రి (బెంగళూరు) ఆర్గనైజర్ శివప్రసాద్, శంకర ఆసుపత్రి సిబ్బంది, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరాచర్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

నార్పల : మండల పరిధిలోని సిద్ధరాచెర్ల గ్రామంలో వికసిత్ భారత్‌సంకల్ప యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తునన పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సాకే రామాంజనేయులు, ఇఒఆర్‌డి శైలజారాణి, ఎఒ చిన్న వీరస్వామి, డాక్టర్ మహేంద్రనాథ్, ఎపిఎం తిప్పమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మధుమాలిని, ఎపిఒ ఎర్రమ్మ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబర్ పోతక్క, పంచాయతీ కార్యదర్శి సాకే కుళ్లాయప్ప, సిసి రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

విస్మరిస్తే పరకలతో ఊడ్చేస్తాం..

ప్రభుత్వ తీరుపై సిఐటియు, మున్సిపల్ కార్మికుల ఆగ్రహం - జిల్లావ్యాప్తంగా సమ్మె

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం కల్పిస్తామని ప్రతిపక్ష నేతగా వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తరువాత విస్మరించారని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు మంగళవారం నాడు సమ్మెబాట పట్టారు. సమ్మె ప్రారంభం సందర్భంగా కార్మికులందరూ పనిముట్లతో టవర్‌క్లాక్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడ బైటాయించి నిరసన తెలిపారు. మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు బండారి స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమ్మె ప్రారంభం కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మాట తప్పారు.. మడమా తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులు ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే కార్మికుల అన్ని సమస్యలను తీరుస్తాన్న జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా వాటిని పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. వేతనాల పెంపునకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి విలాసవంతమైన భవన నిర్మాణాలకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యనూ పెంచామన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దును రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ వేతనాలు అమలు చేయాలన్నారు. మున్సిపల్ పారిశుధ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు ఎటిఎం.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో ముఖ్యమంత్రి కావాలనే తాత్సారం చేస్తున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ. కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గురురాజా, వెంకటనారాయణ, ముత్తాజ, ఇంజనీరింగ్ విభాగం జిల్లా నాయకులు మల్లికార్జున, సంజీవరాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, తిరుమలేశు, మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి ఆదినారాయణ ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు నల్లప్ప, భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆది, ఆజాం మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్ మోదిన్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబులపతి, పోతులయ్య, మహిళా నాయకులు వరలక్ష్మి లక్ష్మీనరసమ్మ కాంతమ్మ, లక్ష్మీదేవి, సర్దారమ్మ, ఇమాంబి, రవి ప్రభాకర్, శేషాంద్ర కుమార్ పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, పారిశుధ్య కార్మికులకు సిఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు మంగళవారం సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా కార్మికులు స్థానిక వినాయక కూడలి నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న సిఎం జగన్ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులకు ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వీటితోపాటు అనేక హామీలు ఇచ్చారన్నారు. వాటిలో ఒక్కటి అమలు చేసిన పాపానపోలేదన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్, సెమీస్కిల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, రిస్క్ అలవెన్స్, హెల్త్ అలవెన్స్ మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, కార్మికులకు ఇళ్లు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.నాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, మల్లేష్ రాము, తిప్పేరుద్ర, శివ, నరసింహులు, ఆదిలక్ష్మి సిద్ధ, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

సమ్మెలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు వి.రాంభూపాల్

విస్మరిస్తే పరకలతో ఊడ్చేస్తారు..! : వి.రాంభూపాల్

ప్రజాశక్తి-గుంతకల్లు

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించకుండా సిఎం జగన్‌రెడ్డి వారిని విస్మరిస్తే రానున్న ఎన్నికల్లో కార్మికులు ఆయన్ను పరకలతో ఊడ్చేస్తారని సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షుడు వి.రాంభూపాల్ తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్లారు. మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షుడు వి.రాంభూపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వ పెద్దలకు వినతులు సమర్పించినా పరిష్కారం కాలేదన్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి ఐదేళ్లు గడుస్తున్నా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పరిష్కారం కాలేదన్నారు. వివిధ విభాగాల్లో పనిచేసే మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయలేదన్నారు. స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దగా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగ్గలి రమేష్, పట్టణ అధ్యక్షుడు రాము నాయక్, పట్టణ పేదల సంఘం నాయకులు మారుతిప్రసాద్, తిమ్మప్ప పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

గుత్తి : తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిఐటియు అనుబంధ సంస్థ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు సమ్మెలోకి దిగారు. కార్మికులు తమ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఆందోళన చేపట్టారు. వీరికి సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ సమ్మెకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రామాంజనేయులు, కె.సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.మహేష్, కోశాధికారి బాల రంగన్న, ఇంజనీరింగ్ విభాగం కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షుడు ఎస్.రాజా, కార్యదర్శి కె.రవిశంకర్, నాయకులు మురళి, శేఖర్, నరసింహా, షరీఫ్, నక్క శేఖర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ తాడిపత్రిలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్, సెమిస్కిల్ వేతనం ఇవ్వడంతోపాటు అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాయదుర్గంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అంగన్‌వాడీల నిరసన 'మోత'

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు నిరసనల మోత మోగించారు. 'మా గోడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వినపడాలి' అంటూ ప్లేట్‌లు, గెరిటలతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని, కనీస వేతనాలు, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో అంగన్‌వాడీలు, సిఐటయు నాయకులు వినూత్న రీతిలో భిక్షాటన, మోకాళ్లపై నిలబడటం, మెడలో వేపాకు దండలు వేసుకోవడం లాంటి పద్ధతుల్లో నిరసన చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెలో భాగంగా శిబిరం వద్ద రోడ్డుపై బైటాయించి ప్లేట్‌ను గెరిటలతో కొడుతూ శబ్దం చేశారు. వీరి సమ్మెకు యుటిఎఫ్ సీనియర్ నాయకులు మహ్మద్ జిలాన్, కిష్టప్ప, ఎపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రఘురామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, శ్రీనాథ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులు 15 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె ఉద్యోగ, కార్మిక సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీలకు వేతనాలు పెంపుదలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జయభారతి, జమున, రూరల్ అధ్యక్షురాలు అరుణమ్మ, అర్బన్ కోశాధికారి హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని అంగన్వాడీ వర్కర్లు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరింది. వారి సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయడంలో సిఎం జగన్ నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. వెంటే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, నియోజక వర్గ నాయకులు దాసరి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగ్గలి రమేష్, పట్టణ అధ్యక్షుడు రామునాయక్, నాయకులు చంద్ర, అబ్దుల్లా, అంగన్వాడీ వర్కర్స్ నాయకులు, రేష్మా, కుమారి,ి నాగమణి, పార్వతి, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : సిఎం జగన్ తమ గోడు వినాలంటూ అంగన్వాడీలు ప్లేట్లు, గరిటెలు కొడుతూ మంగళవారం నిరసన తెలిపారు. సిఐటియు అనుబంధ సంస్థ ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. వీరికి సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు కళ్యాణి, పార్వతి, బావమ్మ, గంగ, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : 15 రోజులుగా అంగన్వాడీలు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా ఆకులు, అలుములు తిని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు జయలలిత, మండల కమిటీ నాయకులు శశికళ, అనంతలక్ష్మి, రమాదేవి, జి.వెంకటచౌదరి, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, నాగభూషణ్, అంగన్వాడీలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా ప్లేట్లు కొడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు జయంతి, నారాయణమ్మ మాట్లాడుతూ 15 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు మహాలక్ష్మి, రామాంజనమ్మ, రమాదేవి, సేకున్ బి.ప్రేమకుమారి, అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మెడల్లో వేపాకు తోరణాలు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి శివశంకర్, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వీరికి రైతు కూలిసంఘం జిల్లా కార్యదర్శి కృష్ణ, నాయకులు హనుమంతు, పట్టణ పేదల సంఘం అధ్యక్షులు వీరనారప్ప, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు అనిత, సరస్వతి, అరుణోదయ సమాఖ్య జిల్లా కార్యదర్శి చంద్రప్ప, ఎఐకెఎం జిల్లా కోశాధికారి రాయుడు, మండల నాయకులు రంగారెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఆకులు తింటూ అంగన్వాడీల నిరసన

ప్లేట్లు మోగిస్తూ ఆందోళన
ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల మద్దతు

గుత్తిలో ప్లేట్లు కొడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

శింగనమల : అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా 15వ రోజు మంగళవారం ప్లేట్లు కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, ప్రాజెక్ట్ లీడర్ రమణమ్మ, మండల అధ్యక్షురాలు భారతి, ప్రమీల మాట్లాడుతూ 15 రోజులుగా అంగన్వాడీలు చేపట్టినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మండల యూనియన్ నాయకులు రమణమ్మ, ప్రమీల, రత్నమ్మ, భారతి, ఓబులమ్మ, నాగేశ్వరమ్మ, రామాంజనమ్మ, సుశీలమ్మ, బి.సరస్వతి, రుషింగమ్మ, లక్ష్మీ, రాజేశ్వరి, రాధిక, సుగుణ, కాంతమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా ప్లేట్లు కొడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి మేరీ, సెక్టార్ నాయకులు రాధిక, రుద్రమ్మ, చంద్రకళ, మెహ్రూన్, మల్లక్క, అంగన్వాడీలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగనవాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా ప్లేట్లు కొడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు తిప్పీరమ్మ, వరలక్ష్మి, సుజాత, అనిత, వర్కర్లు సుజాత, సంతోషమ్మ, త్రివేణి, ఎర్రమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉరవకొండతోపాటు వజ్రకరూరు, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 15వరోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా తట్టలను గరిటెలతో కొడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, జి.శ్రీనివాసులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయ, దుర్గాదేవి, అరుణకాంతమ్మ, శ్వేత, సరోజమ్మ, రామాంజనమ్మ, సువర్ణమ్మ, కృష్ణవేణి, మంజుల, నాగవేణి, లోకమ్మ, రంగమ్మ, సునీత, లోకమ్మ పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. వీరి దీక్షకు సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా ప్లేట్లను చెంచాలతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా ప్లేట్లతో శబ్ధాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగవాడీల సంఘం నాయకురాలు నాగరాణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. వీరికి మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంజునాథ, మల్లికార్జున, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సత్యవతి, సెక్టార్ లీడర్లు తిలోత్తమ, మారుతమ్మ, కరివేషమ్మ, వరలక్ష్మి, రాధా, ఈశ్వరమ్మ, అలివేలమ్మ, చంద్రకళ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు, ఆటల పోటీల అభివృద్ధికి కృషి చేస్తోందని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో క్రీడాకారులకు పట్టనంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాపోటీలను విప్ ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా సామగ్రి కిట్లను పంపిణీ చేశారు. తర్వాత క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమ ప్రత్యేకాధికారి నాగరాజురావు, మున్సిపల్ వార్డు సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పెద్దపొలమడ గ్రామంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడానికే క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఒ రంగారావు, తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, ఎంఇఒ నాగరాజు, జడ్పిటిసి రమణమ్మ, వైసిపి నాయకులు రామేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతకల్లు : విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ఈమేరకు స్థానిక రైల్వే క్రీడా మైదానంలో పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామలింగప్ప, వైసిపి పట్టణ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, నాయకులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర పోటీలను అధికారులు, నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచి సాలిబాయి, ప్రత్యేకాధికారి రఘునాథ్‌రెడ్డి, ఎంపిడిఒ రామచంద్ర, ఎంఇఒ మల్లారెడ్డి, పీడీ రాజశేఖర్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, నాయకులు శివలింగప్ప, పాతన్న, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతోపాటు సిద్దలాపురం, వెంకటాపురం, కొర్రపాడు, రోటరీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్ణ, ప్రధానోపాధ్యాయులు, పిఇటిలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను మండల ప్రత్యేకాధికారి వెంకటరమణనాయక్, ఎంపిడిఒ కుళ్లాయిస్వామి, తహశీల్దార్ నాగభూషణ ప్రారంభించారు.

నార్పల : మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో మంగళవారం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని అధికారులు, నాయకులు ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, సర్పంచి మన్నెల సుప్రియ, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ దివాకర్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఇఒఆర్‌డి శైలజారాణి, సచివాలయ మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల కేంద్రంతోపాటు శ్రీధర్‌ఘట్ట, ఉద్దేహాల్, గోవిందవాడ, దర్గాహోన్నూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల మైదానాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ షకీల, తహశీల్దార్ శ్రీనివాసులు, ఇఒఆర్‌డి విజయమ్మ, ఎంఇఒ మల్లికార్జున, సర్పంచులు యోగేశ్వర్‌రెడ్డి, శకుంతలమ్మ, లోకేష్, చంద్రశేఖర్‌రెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మన్ భూమిరెడ్డి సునీత మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామిగాళ్ల ఓబులేసు, తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంఇఒ శ్రీదేవి, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సరోజ, రామాంజనరెడ్డి, పిఇటి మురళి, తదితరులు పాల్గొన్నారు

పెద్దపప్పూరు : మండల వ్యాప్తంగా 12 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా అధికారులు ఆయా క్రీడా మైదానాల్లో వివిధ రకాల ఆటలను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఎంపిపి రామిరెడ్డి, జడ్పిటిసి రమాదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామ్మూర్తిరెడ్డి, ఎంపిడిఒ రామకృష్ణ, ఇఒఆర్‌డి కమలలాబాయి, గార్లదిన్నె అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, కొట్టాలపల్లి రాంబాబు, సూర్యనారాయణ, నాగిరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

రాయదుర్గంలో క్రికెట్‌ను ప్రారంభిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

పామిడి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎద్దులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఎడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ పామిడి వీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకటరమణమ్మ, వీరాంజనేయులు, మాజీ సర్పంచి రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ కృష్ణ, యుగంధర్‌రెడ్డి, అంజి, రసూల్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ఆడుకుందాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం మండలంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, కమిషనర్ జి.శ్రీనివాసులు, ఊబిచెర్ల గ్రామంలో ఎంపిపి జి.విశాలాక్షి ఎంపిడిఒ జి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత క్రీడాకారులను పరిచయం చేసుకుని వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ డిఆర్‌డిఎ పీడీ నరసింహారెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఒ నిర్మలాకుమారి, ఎపి నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రమీల, ఎంపిపి యోగేశ్వరి, ఎంఇఒ నరసింహారాజు, ఇఒఆర్‌డి మురళీకృష్ణ, వీఆర్వో తాతయ్య, పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, సర్పంచి నాగమునెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఆడుదాం ఆంధ్ర పోటీలను విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి, దేవేందర్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, ఎంపిడిఒ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కరణం భీమిరెడ్డి, ఇఒఆర్‌డి సత్యబాబు, సర్పంచులు సుశీల, దేవరాజ్, ఎంఇఒ మల్లికార్జున, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, స్కూల్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్,వైసిపి నాయకులు హంపయ్య, ప్రసాద్, చిన్నతిమ్మన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కాలువలో పడి యువకుడు మృతి

మృతిచెందిన రామాంజనేయులు

పామిడి : మండల కేంద్రంలోని బెస్త వీధికి చెందిన బెస్త రామాంజనేయులు (36) కాలువలో పడి మృతిచెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బెస్తవీధికి చెందిన రామాంజనేయులు ఈనెల 23న కట్టెలు కొట్టడానికి వెళ్లాడు. అయితే అప్పటి నుంచి కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఈనెల 24వతేదీన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం ఎద్దులపల్లి గ్రామం సమీపంలోని పాల్యం గ్రామానికి వెళ్లే దారిలో ప్రభుత్వ పాఠశాల పక్కన కాలువలో శవమై తేలాడు. గమణించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు వాచ్చి రామాంజనేలుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కట్టెలు కొట్టేందుకు వెళ్లినప్పుడు ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు కాలువలు పడి మృతిచెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు

గుత్తి : మండలంలోని జక్కలచెరువు గ్రామ సమీపంలో 67వ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక మండలం గొందిపల్లి గ్రామానికి చెందిన రైతు ఓబుళరెడ్డి ద్విచక్రవాహనంలో గుత్తికి వస్తుండగా వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నగదు అపహరణ

గుత్తి : ఓ రైతు నగదును సినిమా ఫక్కీలో దుండగులు అపహరించిన ఘటన గుత్తిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మామిళ్లపల్లికి చెందిన రైతు నాగేశ్వరరావు తన ఐదు తులాల బంగారు ఆభరణాలను గుత్తిలోని కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.1.60 లక్షల నగదును తీసుకున్నాడు. నగదును తన ద్విచక్ర వాహనంలోని బ్యాగులో పెట్టుకుని వెళ్తుండగా ఇద్దరు దుండగులు ద్విచక్రవాహనాన్ని వెంబడించారు. ఈనేపథ్యంలో పట్టణంలోని పాత స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న ఓ ఫర్టిలైజర్ దుకాణం ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని ఆపి మందులు కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. దుండగులు ఆ రైతును ఏమార్చి బ్యాగులోని నగదును దోచుకుని పరారయ్యారు. బాధితుడు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.